తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
30 మే 2026
పేజీలు : 08

# స్వరమే మాతృభాష

## మరోసారి నిరూపించిన డాక్టర్ ఎన్.జె. నందిని

- కర్ణాటక సంగీత విద్యాంసురాలి అద్భుత కచ్చేరి
- త్యాగరాజ కృతులతో హృదయాలు గెలిచిన నందిని
- స్వాతి తిరునాళ్ జోలపాటతో శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేసిన విద్యాంసురాలు
- చంద్రశేఖర్ శివరామన్ నేతృత్వంలో మీనాక్షి సుందరం హాల్‌లో కచ్చేరి
- సంగీత ప్రియులను అబ్బురపరిచిన సాంస్కృతిక కార్యక్రమం



**సికింద్రాబాద్ మే 29 (జనంసాక్షి):** కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి సరిహద్దులు ఉండవని , స్వరమే మాతృభాష అని మరోసారి నిరూపించారు ప్రముఖ విద్యాంసురాలు డాక్టర్ ఎన్.జె. నందిని. సికింద్రాబాద్ వెస్ట్ మారేడుపల్లిలోని మీనాక్షి సుందరం హాల్‌లో డాక్టర్ ఎన్.జె. నందినితో సంగీత కచ్చేరి నిర్వహించారు. చంద్రశేఖర్ శివరామన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురు సాహితీ ప్రియులను అబ్బురపరిచింది. తన మాతృభాష తెలుగు కాకపోయినా త్యాగరాజ కీర్తనలతో అందరి హృదయాలను చూరగొన్నారు.

**పంతువరాళి నుండి కేదారం వరకు సంగీత ప్రయాణం...**

కచ్చేరి ఆరంభంలోనే సభా వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మారుస్తూ త్యాగరాజ స్వామి కృతి రఘువర నన్ను మరువ తగునా (పంతువరాళి రాగం) ను నందిని ఎంచు కున్నారు. తొలి కీర్తనలోనే ఆమె గుప్పించిన స్వర సంచారా లు శ్రోతల ను మంత్ర ముగ్ధులను చేసింది.

అనంతరం ఎం.డి. రామనాథన్ విరచించిన "త్యాగరాజ గురుం ఆశ్రయే" (కేదార రాగం) కీర్తనను ఆలపించారు. సాహితీ స్వచ్ఛతను ఏమాత్రం భంగం కలగనివ్వ కుండా, శ్రవణానందకరంగా సాగిన ఆమె గానం శ్రోతలను మైమరపించింది.

మైసూర్ వాసుదేవాచార్య సృజించిన "ఇది సమయము బ్రోవరాదా యదుకుల తిలక" (నాటకప్రియ రాగం) కీర్తనను ఆలపిస్తున్నప్పుడు నందిని లోని అసాధారణ పాండిత్యం ఆవిష్కృతమైంది. ఈ కీర్తనలో చారుకేశి రాగానికి ఆమె చేసిన 'గ్రహభేదం' విన్యాసం కచ్చేరికే ఒక ప్రత్యేక హైలైట్‌గా నిలిచింది. ఆ వెంటనే మహా వైద్యనాథ అయ్యర్ కృతి "పాహిమాం రాజరాజేశ్వరి కృపాకరి శంకరి" (జనరంజని రాగం) లోని స్వర విన్యాసాలు, నెరవల్స్ సభా ప్రాంగణాన్ని పిన్‌డ్రాప్ సైలెన్స్‌లోకి తీసుకెళ్లాయి. త్యాగరాజ స్వామి గంభీరవాణి రాగం ను వినిపించారు.

**ఆకట్టుకున్న జోలపాట...**

ట్రావన్‌కోర్ రాజవంశ వారసుడు, వాగ్గేయకారుడు అయిన స్వాతి తిరునాళ్ మహారాజును చిన్నారిగా ఉన్నప్పుడు నిద్రపుచ్చడానికి ఇరాయిమ్మన్ తంపి రాసిన ప్రసిద్ధ మలయాళ జోలపాట "ఓమన తింకల్ కిడవో" (కురంజి రాగం) ను నందిని అద్భుతంగా ఆలపించి శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేశారు. స్వాతి తిరునాళ్ రాసిన విరహ పదం తరుణి జ్ఞానమెందు చేయు, బేహాగ్ రాగంలోని "సారమైన మాటలెంతో చాలు చాలు రా" అనే క్యాచీ నంబర్లతో అలరించి, చివరగా ఒక శ్రవణానందకరమైన త్యాగరాజ కృతి 'పవమాన సుతుడు పట్టు' (సౌరాష్ట్ర) మంగళంతో కచ్చేరిని ముగించారు.

## భారతీయుల్లో తీవ్రంగా ఫైబర్ లోపం : ఆశీర్వాద్ నివేదిక వెల్లడి

**ఖైరతాబాద్, మే 29 (జనం సాక్షి) :** ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 'ఆశీర్వాద్ హ్యాపీ టమ్మీ' భారత దేశంలోని జీర్ణ ఆరోగ్య ల్యాండ్‌స్కే ప్‌పై తన తాజా పరిశోధనలను విడుదల చేసినట్లు ఐటీసీ స్టేపుల్స్ బిజినెస్ యూనిట్ చీఫ్ ఎగ్జిక్యూటి వ్ అనూజ్ రస్టగి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ తాజా నివేదికలో భారతీయుల్లో ఫైబర్ తీసుకునే అలవాట్లలో పెద్ద లోపం ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు. 6.5 లక్షల మంది పాల్గొన్న ఈ అధ్యయనం ప్రకారం, 10 మందిలో 7 మంది రోజువారీ అవసరమైన ఫైబర్‌ను తీసుకోవడం లేదని తెలిపిందని చెప్పారు. మహిళల్లో ఈ సమ స్య మరింత ఎక్కువగా కనిపించిందని పేర్కొన్నా రు. ఈ నివేదిక ప్రకారం, ప్రతి 4 మందిలో కేవలం ఒకరే రోజూ మల్టీ గ్రెయిన్ ఆహారం తీసుకుంటుం డగా, దాదాపు 40 శాతం మంది పండ్లు అరుదు గానే తింటున్నారని తెలిపారు. అలాగే, 60 శాతం మంది శారీరక వ్యాయామం చేయకపోవడం, తగినంత నీరు తాగకపోవడం, నిద్రలేమి, ఒత్తిడి వంటి కారణాలు కూడా జీర్ణ ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని వెల్లడించారు. ఫైబర్ వినియో గంపై ప్రజల్లో మరింత అవగాహన అవసరమని, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలతో మంచి మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.

## అంబులెన్స్ ఢీకొని రెండు బర్రెలు మృతి

- ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం
- జీవనాధారం బర్రెలు కోల్పోయిన రైతు
- నష్టపరిహారం కోరుతున్న కుటుంబం



**యాలాల్, మే 29 (జనంసాక్షి):** యాలాల్ మండలం అగ్గనూర్ గ్రామంలో పూసిని బాలప్ప అనే వ్యవసాయదారుడి బర్రెలను తాండూర్ వైపు వస్తున్న 108 అంబులెన్స్ ఢీకొని రెండు బర్రెలు స్థలం మీదనే మృతి చెందాయి. మిగతా రెండు బర్రెలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి. పొలంలో మేపుకొని సాయంత్రం ఇంటికి చేరుకునే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణం అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యమేనని గ్రామస్తులు ఆరోపించారు. తన జీవనాధారమైన బర్రెలు కోల్పోయిన బాలప్ప బోరున విలపించాడు. తమకు జరిగిన నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వివోఏలు ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన



**కొడంగల్, మే 29 (జనంసాక్షి):** కొడంగల్ మండల మహిళా సామాఖ్య ఆవరణలో కొనసాగుతున్న 12వ రోజు సమ్మెలో భాగంగా వివోఏలు ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వివోఏ లు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వివోఏలను చర్చలకు పిలవాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.చర్చలకు రావాలి – మా సమస్యలు పరిష్కరించాలి అనే నినాదాలతో నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సమ్మె నాయకులు హెచ్చరించారు. కార్యక్రమములో అంజి లప్ప, పెంటప్ప,వెంకట్ రెడ్డి,మొగులప్ప,సుజాత,మంజుల, సువర్ణ, మంజుల, సరోజ ,గణేష్, రవి, కవిత పాల్గొన్నారు.

## మాదాపూర్ సైబర్ క్రైమ్ ఏఎస్ఐకి పదోన్నతి



**శేరిలింగంపల్లి, మే 29 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ ఏఎస్ఐగా విధులను నిర్వర్తిస్తున్న వినాయకరావుకు శుక్రవారం పదోన్నతు లభించింది. దీంతో ఆయన సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలను నిర్వర్తించను న్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సమావేశంలో పలువురు అధికారులు సైబర్ క్రైమ్ ఏఎస్ఐ వినాయక రావును ప్రత్యేకంగా అభినందించడంతోపాటు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్ముందు కూడా పోలీస్ డిపార్ట్మెంట్‌కు మరింత బాధ్యతమైన సేవలు అందించ డం ద్వారా మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వినాయకరావు మాట్లాడుతూ పదోన్నతిలో భాగంగా తాను హైదరాబాద్ కమిషనరేట్ పార్టీకి వెళ్లాల్సి ఉందని, అక్కడ కూడా అధికారుల సహకారంతో ప్రజలకు తన వంతు సేవలను అందించి మంచి పోలీసు అధికారిగా గుర్తింపు తీసుకొస్తానని భరోసాని వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి తన వంతు విధ్యుక్త ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించుకుంటూ పోతే తప్పకుండా రావాల్సిన ప్రశంసలు, పదోన్నతులు లభిస్తాయని నమ్మకం తనకు కలిగిందని, తన తోటి ఉద్యోగులకు సైతం ఇదే అంశాన్ని వివరించడం ద్వారా వారిని కార్యోన్ముక్తులను చేయాలని తాను కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## టీఆర్ఎస్ జెండా పండుగ

# విజయవంతం చేయాలి

### మొయినాబాద్‌లో ఘనంగా ఏర్పాట్లు



**మొయినాబాద్, మే 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 20 నుంచి జూన్ 20 వరకు నిర్వహించనున్న తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ జెండా పండుగను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ నాయకులు బేగరి రాజు పిలుపునిచ్చారు. శనివారం మొయినాబాద్ మండలంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతులైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని టీఆర్ఎస్ పార్టీని స్థాపించామని బేగరి రాజు తెలిపారు. శనివారం రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ మొయినాబాద్‌కు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని జెండా పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

శనివారం ఉదయం 9 గంటలకు చిలుకూర్ బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం 10 గంటలకు మొయినాబాద్ చౌరస్తాలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు. అక్కడి నుంచి సురంగల్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు గాండ్ల సంతోష్ కుమార్ నూతనంగా నిర్మించనున్న బస్టాండ్ భూమి పూజ కార్యక్రమంలో

## మానవత్వం చాటిన డాక్టర్ సంపత్ కుమార్
# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**తాండూరు మే 29 (జనంసాక్షి)** పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్ మరోసారి సేవాభావాన్ని చాటుకున్నారు. ఎక్కడ ఎవరు ఆపదలో ఉన్నా సేవ చేయడంలో ఎప్పుడూ ముందుండే డాక్టర్ సంపత్ కుమార్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తాండూరు మండలం అంతారం పీజేఆర్ కాలనీకి చెందిన రస్సాం ప్రశాంత్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ శుక్రవారం బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ వార్డు మెంబర్లు, సేరి విలాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, వడ్డే విశ్వనాథ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేవనూరులో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, టిఫిన్ల పంపిణీ



**తాండూరు మే 29 (జనంసాక్షి)** మండు వేసవిలో ఎండ తీవ్రత నుంచి ఉపాధి హామీ కూలీలను కాపాడేందుకు దేవనూరు గ్రామ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు వినూత్న కార్యక్రమం చేపట్టారు.యాలాల మండలం దేవనూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు మజ్జిగ, చల్లని త్రాగునీరు, టిఫిన్లు ఏర్పాటు చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు మాట్లాడుతూ కూలీల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ అవకాశాలను కూలీలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్కా మాధవి మల్లేశం, మాజీ ఎంపీటీసీ మంత్రి వెంకటయ్య, యువ నాయకులు కిరణ్ రావు, పంచాయతీ కార్యదర్శి పావని రెడ్డి,వార్డ్ సభ్యులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూర్యప్రకాష్, బీఆర్ఎస్ యువ నాయకులు మెట్టి కృష్ణతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయాలి

### కోహెడ ఫ్రూట్ మార్కెట్ భూముల విషయంలో కలెక్టర్‌కు వినతి చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 29 (జనం సాక్షి ):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని కోహెడ గ్రామంలో ప్రతిపాదిత ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి కలెక్టర్‌ను కలిసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం ఇప్పటికే భూమిని కేటాయించినప్పటికీ, ప్రస్తుతం కొత్తగా సర్వే నం. 167/1లో సుమారు 264 ఎకరాల భూమిని సేకరించే ప్రక్రియ చేపట్టడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ భూములపై ఆధారపడి సుమారు 160 మంది రైతు కుటుంబాలు జీవనోపాధి సాగిస్తున్నాయని, తరతరాలుగా సాగు చేస్తున్న వ్యవసాయ భూములను కోల్పోతే వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అనుకూలంగా అమలు చేసిన విధానాల మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం కూడా భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.రైతుల జీవన భద్రత, భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల 03వ తేదీన ఫ్రూట్ మార్కెట్‌కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో, అంతకుముందే రైతుల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా కల్పించాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.సమస్యపై ప్రశ్నిస్తున్న అమాయక రైతులపై అరెస్టులు, బెదిరింపులు, దాడులు వంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. రైతుల హక్కులను కాపాడుతూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్వీకరించినట్లు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. రైతులకు అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## సహకార భావనకు ప్రతీకగా “యాదాద్రి కో-ఆప్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్” ఘన ప్రారంభం



**బోడుప్పల్-జనంసాక్షి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని పీర్జాదిగూడ, బుద్ధానగర్ రోడ్ నెం.1లో ప్రారంభమైన “యాదాద్రి కో-ఆప్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్” ఈరోజు ఘనంగా ప్రారంభించబడింది. ప్రజలకు విశ్వసనీయ ఆర్థిక సేవలు, భద్రమైన పెట్టుబడులు మరియు సహకార స్ఫూర్తితో ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ సంస్థ ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై సంస్థను ప్రారంభించి నిర్వాహకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ కార్పొరేటర్ నవీన్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ ప్రభాకర్ రెడ్డి,గందె విశ్వం పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం. అజయ్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ముందుకు సాగే సహకార సంఘాలు సమాజ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. పారదర్శకత, నమ్మకం మరియు సేవాభావంతో పనిచేసే “యాదాద్రి కో-ఆప్ క్రెడిట్ సొసైటీ” ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నిర్వహకులు బ్యాంకు సీఈవో గొలనుకొండ రాంబాబు,చైర్మన్ బచ్చు శ్రీనివాస్,డైరెక్టర్లు స్థానిక నాయకులు, ప్రముఖులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

## జిహెచ్ఎంసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కి వినతి పత్రం



**హయత్ నగర్, మే 29 ( జనం సాక్షి )** జిహెచ్ఎంసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ జోన్ పరిధిలో జిహెచ్ఎంసి, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, సూపర్వైజర్లకు కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని, 60 సంవత్సరాల తర్వాత రిటైర్మెంట్ అయినట్లయితే రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు చెల్లించాలని, సూపర్వైజర్లకు నెలకు 3000 రూపాయలు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని, ఆదివారం, వారాంతపు సెలవు దినాలు, పండుగ సెలవులు వర్తింప చేయాలని, కార్మికులు చనిపోతే వెంటనే 30 వేల రూపాయలు దహన సంస్కారాలకి ఇవ్వాలని, నాగోల్ సర్కిల్లో ఫిబ్రవరి నెల వేతనం చెల్లించని కార్మికులకు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపాక వీరయ్య, హయత్ నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య, ట్రాన్స్పోర్ట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మశము నరహరి, జిహెచ్ఎంసి నాయకులు జంగయ్య,, ఐక్కయ్య, సుక్కమ్మ, యాదమ్మ, స్వరూప, అంజమ్మ, పార్వతమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధరల పెరుగుదలపై నిరసన ధర్నా




**తాండూరు మే 29(జనంసాక్షి)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలపై ఆర్థిక దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ధర్నా నిర్వహించారు. తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టి.అనిల్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమీర్ అబ్దుల్లా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ అచ్చే దిన్ ఆయేంగే’ అన్నారు. కానీ అచ్చే దిన్ రాకముందే పెరుగుతున్న ధరలతో సామాన్యులకు ‘సచ్చే రోజులు’ వస్తున్నాయి అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం భారత్ అంటే గుజరాత్, గుజరాత్ అంటే భారత్’ అన్నట్టుగా వ్యవహరిస్తోందని, మిగిలిన రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక రకమైన ఆర్థిక విధానం, బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు మరో రకమైన ఆర్థిక విధానం అమలు చేస్తున్నారని మండిపడ్డారు.మన భారతదేశం అమెరికా, యూకే, జర్మనీ, జపాన్ లాంటి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ఇలాంటి విధానాలతో సాధ్యం కాదు. రాష్ట్రాల మధ్య ప్రాంతీయ అసమానతలు పెరిగితే దేశం అభివృద్ధికి నోచుకోదని నాయకులు పేర్కొన్నారు. యువత మేల్కొని ఈ ఆర్థిక దోపిడీని గుర్తించాలని, ఓటు అనే ఆయుధంతో బీజేపీకి సమాధానం చెప్పి అధికారం నుండి గద్దె దించాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగోల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా
# జీ రాజు బాధ్యతల స్వీకరణ



అబ్దుల్లాపూర్‌మెట్, మే 29 (జనం సాక్షి ): నాగోల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా నియమితులైన జీ రాజు గురువారం పెద్ద అంబర్‌పేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం జీ రాజు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే దిశగా సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల ఎకల్పనకు నిరంతరం కృషి చేస్తాను

కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, మే 29 (జనం సాక్షి) హయత్ నగర్ డివిజన్‌లోని అంబేద్కర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్న సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ వాసులు, కాంట్రాక్టర్‌తో కలిసి అంబేద్కర్ కాలనీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్ల నిర్మాణ పనులు పారదర్శకంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శంకర్ నాయక్, ఆంజనేయులు, మక్కన్ లాల్, కిషన్ నాయక్, సురేష్ రెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో కొత్త వీధి దీపాలు ఏర్పాటు, విద్యుత్ మరమ్మత్తులు పూర్తి



తాండూరు మే 29 (జనంసాక్షి) కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణ రెడ్డి చొరవతో 24వ వార్డులో శుక్రవారం పలు అభివృద్ధి పనులు చేపట్టారు. వార్డులోని చీకటి ప్రాంతాలను గుర్తించి ప్రజల భద్రత దృష్ట్యా కొత్త ఎల్.ఈ.డి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గత కొంతకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలపై స్పందిస్తూ, పనిచేయని దీపాలకు మరమ్మత్తులు చేయించారు. విద్యుత్ లైన్లకు సంబంధించిన చిన్నపాటి లోపాలను కూడా సిబ్బందితో సరిచేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్పర్సన్ మరియు కమిషనర్ సాకారంతో వార్డు ప్రజలకు రాత్రివేళ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని తెలిపారు. సకాలంలో సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి కొరత తగ్గించేందుకు కిలో మీటర్ పైప్ అందించిన ఎమ్మెల్యే శంకర్



జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి ) జిల్లేడు చౌదరిగూడ ఎదిరగ్రామంలో నీటి సమస్య ఉన్నందున గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి మేరకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడిగిన వెంటనే కిలోమీటర్ మేరకు పైప్ లైన్ అందించారు . జిల్లేడు చౌదర్ గూడా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు. జక్కని రవికుమార్ గ్రామ సర్పంచ్ దొడ్ల విజయలక్ష్మి దామోదర్ రెడ్డి గారు. డిప్యూటీ సర్పంచ్ గౌడుగొనిపల్లి. భాస్కర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు జాంగిర్. సుధాకర్ గౌడ్ జక్కని భీమ్ రాజ్. పాపయ్య. వార్డ్ మెంబర్ బుదమోల. కృష్ణయ్య. రాపోలు రాములు. దానపోల. మొగులయ్య. బైండ్ల. బాల్ రాజ్. మురుగని. రాములు. చౌడపురం మల్లయ్య ఎండి చాంద్ పాషా. వద్దే గోపాల్ నరేష్ సురేష్ కావాలి నర్సింహులు పాల్గొన్నారు.

# సీతాఫల్మండిలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

### తెలంగాణలో మళ్లీ టీడీపీకి పూర్వ వైభవం: నందమూరి రామకృష్ణ, తీగల కృష్ణారెడ్డి



సికింద్రాబాద్(జనంసాక్షి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సీతాఫల్మండిలో ఎన్టీఆర్ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందమూరి రామకృష్ణ, మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో మళ్లీ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పార్టీ క్యాడర్ బలంగా ఉందని, త్వరలోనే టీడీపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ పునర్వ్యవస్థీకరణ వేగంగా జరుగుతోందని అన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ ప్రజల కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించారని ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి రామకృష్ణ గుర్తుచేసుకున్నారు. ఆకాశం, భూమి, సూర్య చంద్రులు ఉన్నంతకాలం తారకరాముని స్మరణ చిరస్థాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారని, పేద ప్రజల అభ్యున్నతే ఆయన జీవిత లక్ష్యమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నందమూరి రామకృష్ణ, తీగల కృష్ణారెడ్డి, కూన శ్రావణ్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల విజయ్‌కుమార్, జి.వి. కృష్ణ, నాగ మల్లీశ్వరి, రమేష్‌బాబు, చిట్టి వీరయ్య, ప్రవీణ్‌కుమార్, చిరంజీవి రాజు, పొట్టి శ్రీను, శేషిరేఖ, నాయుడు, వెంకటస్వామి, మురళీకృష్ణ, రాహుల్, చందర్ ముదిరాజ్, దేవేందర్, చంద్రమోహన్, కట్ట రాములు, నల్లగుట్ట రాజు, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి

- లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి.
- ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి.
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.



యాలాల మే 29 ( జనంసాక్షి ) : రైతులు కష్టపడి పండించినవరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలనిజిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.శుక్రవారము తాండూర్ నియోజకవర్గం యాలాల్ మండలం లక్ష్మీనారాయణ రైస్ మిల్లు,ఐ కే పి సెంటర్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, జనగణనకు సంబంధించి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో భాగంగా లక్ష్యంగాపెట్టుకున్న ధాన్యాన్ని అన్లోడింగ్ చేయాలని , లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. యాలాల్ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను అధికారులతో కలిసి పరిశీలించారు. లారీలు ఎన్ని వస్తున్నాయని ఆరా తీశారు. లక్ష్మీనారాయణ పూర్ లో శ్రీ బాలాజీ రైస్ మిల్ ను సందర్శించారు. ధాన్యం కొనుగోలు స్టాక్ వివరాలను మిల్ యజమానితో వివరాల పై ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు చేసి తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. యాలాల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న జన గణన ప్రక్రియ నమోదును పరిశీలించారు. జనగణన నమోదు లో ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. మండలంలో నిర్మాణములో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.అనంతరం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నా బార్డ్ నిధులతో జరుగుతున్న నిర్మాణ పనులు టాయిలెట్లు, అదనపు గదుల నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖాధికారి రేణుకదేవి, తాండూర్ ఆర్డీవో అనిత, యాలాల తహసీల్దార్ గాయత్రి, ఎంపీడీఓ శ్రీనిజ, డీ. టీ. కిరణ్ కుమార్, ఆర్ఐ. శివ చరణ్, ఎంపీవో ఆనంద్ రావు, డీఏం సి ఎస్ మోహన్ కృష్ణ , డి ఎస్ ఓ సుదర్శన్, మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండ...



యాలాల మే 29 (జనంసాక్షి) తాండూర్ నియోజకవర్గ మాజీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్ అకాల మరణ వార్త తెలుసుకున్న యాలాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శుక్రవారం మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తల బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ తోడుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రశాంత్ కుమార్ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాడె మోసి, అంత్యక్రియలు పూర్తయ్యే వరకు నాయకులు, కార్యకర్తలు అక్కడే ఉండి కుటుంబానికి ధైర్యం చెప్పారు.ప్రశాంత్ కుమార్ పార్టీ కోసం చేసిన సేవలు, యువజన విభాగాన్ని బలోపేతం చేయడంలో ఆయన చూపిన చొరవ ఎప్పటికీ మరువలేనివని నాయకులు కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ సేట్, యాలాల మాజీ మండల అధ్యక్షులు అయ్యగళ్ల భీమయ్య, మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్, సీనియర్ నాయకులు జక్కెపల్లి అమృతయ్య, ఆడాల్వార్ అనంతయ్య, సంగేమ్ హన్మంతు, ముకుందపూర్ సాయిలు, రఘు రామ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, పగిడిపల్లి నర్సిములు, రాఘపూర్ రాంచేందర్, పసిరి కాయల సాయిలు, దేవనూర్ ఖాసీం, దేవనూర్ శ్రీనివాస్ చారి యువనాయకులు గాజుల మన్నాన్, మరియు యాలాల్ మండల బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా,ప్రతినిధి(జనం సాక్షి):** జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పలు శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ సమావేశంలో పలు సూచనలను చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ...కొంగరకలాన్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ భవన ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు.ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమ వేదికను పూలతో అందంగా అలంకరించాలన్నారు. అమరవీరుల స్తూపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.వేడుకల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి,కిరణ్మయి,జిల్లా రెవెన్యూ అధికారి శారద, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 58వ సర్వసభ్య సమావేశం

**అబ్దుల్లాపూర్‌మెట్, మే 29 (జనం సాక్షి ):** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 58వ సర్వసభ్య సమావేశం ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం 11:30 గంటలకు సంఘ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు సంఘ నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశం సంఘ అధ్యక్షుడు  కొత్తపల్లి జయపాల్ రెడ్డి అధ్యక్షతన జరుగనుంది.సమావేశంలో 01 అక్టోబర్ 2025 నుండి 30 ఏప్రిల్ 2026 వరకు సంఘ కార్యకలాపాల నివేదిక, జమాఖర్చుల ఆమోదం, దీర్ఘకాలిక రుణాలపై రూపొందించిన రుణ పాలసీ విధివిధానాలపై సభ్యుల ఆమోదం వం కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే గడువు మీరిన రుణ ఖాతాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, డైరీ రుణాలు తీసుకుని నెలవారీ కిస్తీలు సక్రమంగా చెల్లించిన రైతులను సన్మానించడం వంటి అంశాలు కూడా సమావేశ అజెండాలో ఉన్నాయి.సంఘ సభ్యులందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పాలకవర్గ కమిటీ, మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

# హిట్ పాలసీని సద్వినియోగం చేసుకోండి : టిఎస్ఐఐసి ఈడి పవన్ కుమార్

## హిల్ట్ పాలసీపై చర్లపల్లిలో అవగాహన  సదస్సు



**కాప్రా, మే 29 (జనం సాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హిల్ట్ పాలసీని పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ఐఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడి) పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం చర్లపల్లి పారిశ్రామికవాడలోని సిఐఏ ఆడిటోరియంలో పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో హిల్ట్ పాలసీపై పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించారు. హిల్ట్ పాలసీ దరఖాస్తు చేసుకునే విధానం పలు అంశాలపై ఆయన వివరించారు. హిల్ట్ పాలసీని బలవంతంగా అమలు చేయాలని చూడటం లేదని ఇష్టమున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పారిశ్రామికవేత్తలకు పారిశ్రామికవాడలో కేటాయించిన స్థలాలను 10 శాతం రుసుము చెల్లించి ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐసి జీడిమెట్ల జోనల్ మేనేజర్ మధు, చర్లపల్లి ఐలా కమిషనర్ ప్రభాకర్, తెలంగాణ పారిశ్రామికవేత్తల సమైక్య అధ్యక్షుడు కొండవీటి సుధీర్ రెడ్డి, చర్లపల్లి ఐలా చైర్మన్ గోవిందరెడ్డి, సిఐఏ అధ్యక్షులు డి శ్రీనివాసరెడ్డి, ఐలా వైస్ చైర్మన్ తాటి శ్రీనివాస్, ఐలా మాజీ చైర్మన్లు జక్కా రోషి రెడ్డి, మనోహర్ రాజు  పారిశ్రామికవేత్తలు దస్తగిరి రెడ్డి, వెంకటరామిరెడ్డి, రాఘవయ్య, మోహన్, వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గంగాధర్ బాబు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీ ఈసెట్-2026లో ప్రతిభ చాటిన తనుకు పూజిత



**కాప్రా, మే 29 (జనం సాక్షి) :** తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ టీజీ ఈసెట్-2026లో  తనుకు పూజిత ప్రతిభ కనబరిచింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పరీక్ష రాసిన ఆమె మొత్తం 200 మార్కులకు గాను 145 మార్కులు సాధించి అర్హత పొందింది. ఇంటిగ్రేటెడ్ ర్యాంక్‌లో 22వ స్థానం, బ్రాంచ్ ర్యాంక్‌లో 10వ స్థానం సాధించి కుటుంబ సభ్యులు, అధ్యాపకులకు గర్వకారణంగా నిలిచింది. పూజిత డిప్లొమాలో కంప్యూటర్ ఇంజినీరింగ్  ఎం ఈ సి (జవీజు) అభ్యసించింది. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ అధ్యాపకుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ర్యాంకు సాధించినట్లు తెలిపింది.అనంతరం తండ్రి దశరథ రాములు మాట్లాడుతూ చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తుంది,పదో తరగతిలో స్కూల్ స్థానికంగా ఉండే  టాపర్‌గా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా 17వ ర్యాంకు సాధించింది,  పూజిత విజయంపై బంధుమిత్రులు, ఉపాధ్యాయులు మాధ్యమాల్లో  ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు.

# తులసి రమణాచార్యులకు సన్మానం



**మల్కాజిగిరి మే 29(జనంసాక్షి)** తెలుగు భాషా వైభవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతి ఉత్సవాల సందర్భంగా, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సాహిత్య అకాడమీ, గోల్కొండ సాహితీ కళాసమితి, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చిన్నారెడ్డి, దైవజ్ఞ శర్మ తదితరులు తులసి రమణాచార్యులను ఘనంగా సన్మానించారు.విజ్ఞానం కోసం అన్యభాషలు నేర్చుకున్నా మాతృభాషను మరవద్దని హితవు పలికారు. ప్రభుత్వ పరంగా సాహిత్య అకాడమీకి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అవధాని డా. మలుగ అంజయ్య, ప్రముఖ సాహితీవేత్తలు డా. బి. జయరాములు, సి.పి. రెడ్డి, గంట మనోహర్ రెడ్డి, నక్క శ్రీనివాస్ యాదవ్, మూర్తి శ్రీదేవి, దాసోజు పద్మావతి, పోచం సుజాత, రావూరి వనజ, శాంతా రెడ్డి, శిఖా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాలాల్‌లో రూ.3.21 కోట్ల ఎస్‌హెచ్‌జీ రుణ మేళా



యాలాల మే 29 ( జనంసాక్షి ) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన 99 రోజుల' కార్యక్రమంలో భాగంగా యాలాల్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం రుణ మేళా నిర్వహించారు. ఈ రుణ మేళాలో అన్ని బ్యాంకుల సమన్వయంతో 21 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ. 3,21,50,000/- రుణాలు మంజూరు చేశారు. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సీహెచ్. శివయ్య, ఉపసర్పంచ్ మల్కిరెడ్డి శోభ రాజు రెడ్డి, వికారాబాద్ జిల్లా మాజీ కో-ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా, బ్యాంక్ ఆఫీసర్ కృష్ణ హాజరయ్యారు. అలాగే మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వనీ మాల (విశ్వనాథ్‌పూర్), కార్యదర్శి కమలమ్మ (చిరు, బషీర్మియా తండా), కోశాధికారి నవనీత (ముద్దాయిపేట్), సీసీలు వెంకటయ్య, రాజేశ్వరి, అనసూజ, సీహెచ్. భీమమ్మ, భీమమ్మ, శ్రీశైలంతో పాటు పలువురు మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. రుణాలు పొందిన సంఘాల సభ్యులు ప్రభుత్వానికి, బ్యాంకర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో చిన్న తరహా వ్యాపారాలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదుగుతామని వారు తెలిపారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలి

**నిజాంపేట్ మే 28( జనం సాక్షి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రతిరోజు ఒక వార్డును పరిశీలించే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం జోనల్ కమిషనర్  పింకేశ్ కుమార్, ఐ ఏ ఎస్ బౌరంపేట లోని ల్యాండ్‌మార్క్-2 ప్రాంతాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, గార్బేజ్ లేకుండా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్ సైడ్‌లో ఉన్న సిడిడి వ్యర్థాలను వెంటనే తరలించాలని అధికారులకు ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు చెత్తను అందించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా కమర్షియల్ షాపులు, హోటళ్ల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, అలా చేయని వారిపై "నో బిన్ -- నో లైసెన్స్" విధానం అమలు చేయడంతో పాటు పెనాల్టీలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్, డిప్యూటీ ఇంజనీర్లు అన్వేష్ రెడ్డి, పాపమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేందర్ నాయక్, అశోక్,  ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, ఎస్ ఎఫ్ ఏ లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

